క్లుప్తంగా

కేలండర్ ఆవిష్కరణ



ప్రతీక్‌జైన్‌ను సన్మానిస్తున్న శ్రీకాంత్‌గౌడ్

శంషాబాద్ రూరల్: జిల్లా పంచాయతీ సెక్రటరీ ఫోరం కమిటీ కేలండర్‌ను బుధవారం జిల్లా అదనపు కలెక్టరు ప్రతీక్‌జైన్ ఆవిష్కరించారు. జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కలెక్టరు కార్యాలయంలో కేలండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రతీక్‌జైన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అధ్యక్షుడు సీహెచ్.శ్రీకాంత్‌గౌడ్, సభ్యులు శౌధ ర్‌రెడ్డి, నర్సింహులు, రఘు, రాంబాబు, సుజాత, ఇందిరా, రాజుగౌడ్, శ్రీనివాస్, వెంకటేశం, నరేందర్, జానకిరాం పాల్గొన్నారు.

ట్యాక్స్ పరిమితి పెంపుతో మధ్యతరగతికి ఊరట



విజయ్‌కుమార్

రాజేంద్రనగర్: నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ట్యాక్స్ పరిమితిని పెంచి ఉద్యోగస్తులకు, మధ్య తరగతి ప్రజలకు ఊరట కల్పించారని అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సాబాద విజయ్‌కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సందర్భంగా బుధవారం అత్తాపూర్‌లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్యాక్స్ పరిమితిని 5 లక్షల నుంచి 7 లక్షలకు పెంచి 15 లక్షలలోపు పలు స్లాబ్‌లను ఏర్పాటు చేశారన్నారు. దీంతో ఉద్యోగులకు, మధ్య తరగతి ప్రజలకు బెనిఫిట్ లభిస్తుందన్నారు.

యువతి అదృశ్యం



పూజా

మైలార్‌దేవ్‌పల్లి: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ యువతి కనిపించకుండా పోయిన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై వాకిటి రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సీతారామ్‌పేటకు చెందిన హరీష్‌కుమార్ కూతురు పూజా(21) డిగ్రీ చదువుతుంది. మైలార్‌దేవ్‌పల్లిలోని హరీష్‌కుమార్ తమ్ముడు సంజయ్‌కుమార్ ఇంటికి పూజా జనవరి 29న వచ్చింది. 30న ఉదయం కాలేజీకి వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్లింది. ఇదే విషయాన్ని సంజయ్‌కుమార్ అన్న హరీష్ కుమార్‌కు ఫోన్‌లో సమాచారం అందజేశారు. సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల వద్ద వాకాబు చేశారు. ఆచూకీ లభించకపోవడంతో మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

'మనూ' పరిశోధక విద్యార్థినికి పీహెచ్‌డీ

రాయదుర్గం: మనూలో పరిశోధక విద్యార్థిని సారాబటూల్‌కి పీహెచ్‌డీ డిగ్రీని బుధవారం ప్రకటించారు. ఉర్దూ విశ్వవిద్యాలయంలోని ఉర్దూ విభాగంలో పీహెచ్‌డీ పరిశోధక విద్యార్థిని సారాబటూల్ ఉర్దూ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బిబి రజాఖాతూన్ పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఆమె 'రియాసత్ జమ్మూ–ఓ–కశ్మీర్ మే గైర్ ఆఫ్సాన్వి అదాబ్ కా తంఖీదీ తజ్జియా' అనే అంశంపై పీహెచ్‌డీ థీసిస్‌ను సమర్పించారు.

ముగిసిన ఫ్యాకల్టీ ఇండక్షన్ ప్రోగ్రామ్

రాయదుర్గం: మనూలో యూజీసీ–హ్యూమన్ రి సోర్స్ డెవలప్‌మెంట్ సెంటర్(హెచ్‌ఆర్‌డీసీ) ఆధ్వర్యంలో నెలపాటు నిర్వహించిన ఫ్యాకల్టీ ఇ ండక్షన్ ప్రోగ్రామ్(ఎఫ్ఐపీ) బుధవారంతో ము గిసింది. ముగింపు కార్యక్రమంలో వీసీ ప్రొఫె సర్ సయ్యద్ ఐనుల్ హసన్ మాట్లాడుతూ 98 సె షన్ల ద్వారా శిక్షణను నిర్వహించడం జరిగిందని నెలరోజులపాటు సాగిన కార్యక్రమంలో ఉన్నత విద్య, పర్యావరణ వ్యవస్థ, పాఠ్య ప్రణాళిక రూపకల్పన, ఫలితాల ఆధారిత అభ్యాసం, ఎంపిక, ఆధారిత క్రెడిట్ సిస్టమ్, బోధన, అభ్యాసం, మూల్యాంకనం, బోధన, మూల్యాంకనం కోసం సాంకేతికతలపై శిక్షణ సాగింది.

శేరిలింగంపల్లి హైస్కూల్‌లో సహాయ నిరాకరణ

శేరిలింగంపల్లి: భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులు జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుతో శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సహాయ నిరాకణకు దిగారు. బుధవారం శేరిలింగంపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎల్.శంకర్‌కు సహాయ నిరాకరణ చేస్తున్నట్టు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరవై ఏళ్లుగా ప్రమోషన్స్ లేవన్నారు. ప్రపంచ తెలుగు మహాసభల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ భాషా పండితులు, పీఈటీలకు పదోన్నతులపై హామీ ఇచ్చారన్న విషయాన్ని గుర్తు చేశారు. సహాయ నిరాకరణలో భాగంగా 9,10 తరగతులకు బోధన నిలిపివేస్తామని ప్రధానోపాధ్యాయుడి దృష్టికి తీసుకెళ్లారు. భాషా పండితులు బి.రాజయ్య, శారద, యాదమ్మ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో

సమ్మక్క సారలమ్మ జాతర



సమ్మక్క, సారక్క జాతరలో పాల్గొన్న భక్తులు

రాజేంద్రనగర్: సిగసత్తుల సిగాలు, డప్పు చప్పుళ్లు, యువతీయువకుల నృత్యాలు, భక్తుల బోనాలతో మానసాహిల్స్ మారుమోగింది. మానసా హిల్స్ గుట్టపై సమ్మక్క సారలమ్మ ఎదురు పున్నమ్మి జాతర బుధవారం ప్రారంభమైంది. రెండు రోజుల పాటు ఈ జాతర కొనసాగనుంది. తెల్లవారుజామున నిరుడు శ్రీరాములు కుటుంబసభ్యులు సమ్మక్క సారలమ్మకు అభిషేకంతో ఈ జాతరను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఈ జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఈ పూజల్లో పాల్గొన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు జాతరలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులు బెల్లాన్ని బంగారంగా అమ్మవారికి తమ మొక్కుబడికి అనుగుణంగా సమర్పించారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి ఈ గుట్టపై సమ్మక్క సారలమ్మ జాతర జరగడం ఆనవాయితీగా వస్తుంది. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు ఈ ప్రాంతంలో భారీ ఏర్పాట్లు చేపట్టారు.

ప్రత్యేక పూజలు..

బండ్లగూడ: రాజేంద్రనగర్‌లోని సమ్మక్క సారక్క జాతరలో బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్ బుధవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో బీఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు సురేష్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



జాతరలో మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి



పూజల్లో పాల్గొన్న మేయర్ మహేందర్‌గౌడ్

ఉద్యమం మరింత ఉధృతం

శంషాబాద్: బ్రిడ్జి బడావో.. శంషాబాద్ బచావో ఉద్యమాన్ని శంషాబాద్ జేఏసీ నేతలు ఉధృతం చేశారు. పట్టణంలో ముదిరాజ్ భవన ఎదురుగా జాతీయరహదారి పక్కన కొనసాగుతున్న రిలే దీక్షలకు వివిధ కులసంఘాలతో పాటు అన్ని రాజకీయ పార్టీలు బుధవారం మద్దతు పలికాయి. ఫ్లై ఓవర్ ప్రస్తుత డిజైన్ తీరు పట్టణ ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫ్లై ఓవర్‌ను సింప్లెక్ వరకు పెంచేందుకు అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు పోరాటాన్ని వీడేది లేదన్నారు. ఎన్‌హెచ్‌ఏ అధికారులు పనులు ప్రారంభిస్తే రహదారి దిగ్బంధం చేసేందుకు జేఏసీ సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ఉన్నతాధికారులు వెంటనే పరిశీలించి సముచిత నిర్ణయాన్ని ప్రకటించాలన్నారు. రిలే దీక్షకు బీజేపీ రాష్ట్రకార్యవర్గ మాజీ సభ్యుడు డాక్టర్ ప్రేమ్‌రాజ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చింతల నందకిశోర్‌గుప్తా, ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు మహేందర్, మున్నూరూ కాపు సంఘం అధ్యక్షుడు ఆవుల శ్రావణ్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు కుమార్‌యాదవ్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక, కౌన్సిలర్ మేకల వెంకటేష్‌ముదిరాజ్, జేఏసీ నాయకులు బొబ్బిలి శేఖర్, బొబ్బిలి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



దీక్షల్లో పాల్గొన్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చింతల నందకిశోర్‌గుప్తా

అభివృద్ధిలో కాలనీ సంక్షేమ సంఘాల పాత్ర కీలకం



ఎమ్మెల్యేను కలిసి సంక్షేమ సంఘం సభ్యులు

శంషాబాద్: కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. ఆర్‌బీనగర్ నూతన కార్యవర్గాన్ని కౌన్సిలర్లు భారతమ్మనర్సింహ, పుష్పలతాబుచ్చిరెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు సంతోష‌ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం నియమించారు. అధ్యక్షుడిగా ఎల్గని నరేందర్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, కోశాధికారి సురేష్, యూత్ అధ్యక్షుడు అనోజ్ సింగ్, కార్యవర్గ సభ్యులు పరందాములు, విజయ్‌కుమార్, రాములు, కార్తిక్‌గౌడ్, రమేష్, జనార్దన్‌రెడ్డి, మక్బుల్ భాయ్, ఆంజనేయులు గౌడ్, భానుచందర్, నర్సింహులు, ధన్‌పాల్‌రెడ్డి, క్రాంతి, సాయి, మహేష్, వినయ్‌గౌడ్, పృథ్వీ, పవన్ నిఖిల్, వినిష్, అభిషేక్ పాల్గొన్నారు.

బృందావన్ కాలనీలో కార్పొరేటర్ పర్యటన



సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి: ప్రజా సమస్యలను తెలుసుకోని వాటి పరిష్కారం కోసమే కాలనీల్లో పర్యటిస్తున్నట్లు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం బృందావన్ కాలనీలో జలమండలి, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు, మ్యాన్‌హోల్స్ తదితర సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైనేజీ వ్యవస్థ శిథిలావస్థకు చేరడంతో మురుగు నీరంతా రోడ్లపై ప్రవహిస్తుందన్నారు. మ్యాన్‌హోళ్లకు సైతం మరమ్మతులు చేయాల్సి ఉందన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు తగు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. పాండుయాదవ్, సుధాకర్‌రెడ్డి, రావుల భాస్కర్, టి.చిన్న, శివరాజ్, జలమండలి అధికారి ఖాదర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సమేష్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

మణికొండ: రాష్ట్రంలో ఒక్కొక్క వ్యవస్థను చక్కదిద్దుతూ ప్రజలందరికీ ఎంతో మేలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆయన గండిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అదనపు తరగతి గదులు, మౌలిక సదుపాయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడం ఎంతో మంచి పరిణామన్నారు. గండిపేట మండల పరిధిలో మొత్తం 11 పాఠశాలలకు మొదటి విడత నిధులు మంజూరు కాగా వాటిల్లో గండిపేట, కోకాపేట పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయని, మిగతా పాఠశాలల్లో పనులు కొనసాగుతున్నాయన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రేఖయాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్, కౌన్సిలర్లు సునీతాగణేష్, విజితాప్రశాంత్‌యాదవ్, కో ఆప్షన్ సభ్యులు మహ్మద్, ప్రశాంత్‌యాదవ్, మండల విద్యాధికారి రాంరెడ్డి, నార్సింగి ప్రధానోపాధ్యాయుడు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

'బుల్‌బుల్ కుంటను ఆధునీకరిస్తాం'

మైలార్‌దేవ్‌పల్లి: ప్రజల అవసరాల మేరకు బుల్‌బుల్ కుంటను ఆధునీకరిస్తామని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. సంబంధిత అధికారులతో కలిసి బుధవారం బుల్‌బుల్ కుంట చెరువు పరిసరాలను పరిశీలించారు. 1.60 కోట్లతో వాకింగ్ ట్రాక్ తదితర పనులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కుంట అక్రమాలకు గురికాకుండా ఉండడంతో పాటు ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్ యాదవ్, మల్లేష్ తదితరులున్నారు.



నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

అపార్ట్‌మెంట్‌పై మంటలు



మణికొండ: ఓ అపార్ట్‌మెంట్‌పై మంటలు చెలరేగటంతో చుట్టుపక్కల వారు నిర్ఘాంతపోయారు. వెంటనే తేరుకుని వారి అపార్ట్‌మెంట్‌ల వాచ్‌మెన్‌లను పంపి మంటలను ఆర్పివేయించారు. మణికొండ మున్సిపాలిటీ, అలకాపూర్ టౌన్‌షిప్‌లోని కేఆర్ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌పై బుధవారం తెల్లవారుజామును చలికాచుకునేందుకు ఏర్పాటు చేసుకున్న మంటలు పెద్దవై పక్కనే ఉన్న వస్తువులకు అంటుకున్నాయి. ఆ విషయాన్ని చుట్టుపక్కల అపార్ట్‌మెంట్‌ల వారు గమనించి వారి వాచ్‌మెన్‌లను పంపి నీటిని చల్లి మంటలను ఆర్పివేయించారు.

బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు చేపట్టిన జీవీ రమణగౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సీఐ శివకుమార్

మణికొండ: నార్సింగి ఏసీపీగా జీవీ రమణగౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాజేంద్రనగర్ డివిజన్ ఏర్పడిన తరువాత కొత్తగా నార్సింగి ఏసీపీగా బాధ్యతలను రమణగౌడ్ చేపట్టారు. సీఐ శివకుమార్ ఆధ్వర్యంలో ఎస్సైలు, కానిస్టేబుల్‌లు ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

'పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలి'

శంషాబాద్ రూరల్: భారత పార్లమెంట్ నూతన భవనానికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ పేరు పెట్టాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నర్సింహ బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకుని పార్లమెంట్ నూతన భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలన్నారు. లేని పక్షంలో అన్ని రాష్ట్రాల ప్రజలను కలుపుకొని ఐక్యంగా ఉద్యమిస్తామన్నారు.

భీష్మ ఏకాదశి జయంతి



బుద్వేల్ చౌరస్తాలో...

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ బుద్వేల్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బుధవారం భీష్మ ఏకాదశి జయంతి వేడుకలను నిర్వహించారు. బుద్వేల్ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి సంఘం సభ్యులతో పాటు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీష్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో బుద్వేల్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు వెంకటయ్య, సభ్యులు యాదయ్య, కైలాష్, రాజు, శ్రీనివాస్, శ్రీనివాస సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పెండ్యాల సాయిమాలిక్, బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు మజ్జిగ నరేష్ యాదవ్, నర్సింహ, బాబయ్య పాల్గొన్నారు.

ముగిసిన 'సుధీ' ఉత్సవాలు

మణికొండ: గండిపేటలోని చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(సీబీఐటీ) కళాశాలలో రెండు రోజులుగా కొనసాగిన జాతీయ స్థాయి టెక్‌ఫెస్ట్ సుధీ–2023 ఉత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు నిపుణులతో చర్చించే అవకాశం లభించిందన్నారు. ఐటీ, ఈసీఈ, ఎలక్ట్రికల్, కెమికల్, బయోటెక్నాలజీల విభాగాల్లో అనేక పోటీలను నిర్వహించామన్నారు. ఆయా కార్యక్రమాల్లో అధ్యాపకులు కె.రాధిక, రాము, రమాదేవి, రమణరెడ్డి, మోహన్, డాక్టర్ బి.ఇందిర, పి.రమేష్, ఎం.కాళీదాస్, డి.కృష్ణారెడ్డి, జి.సురేష్‌బాబు, డాక్టర్ నాగపూర్ణ, డాక్టర్ రాజశ్రీ, డాక్టర్ జ్యోతి, డాక్టర్ ఎస్. సరస్వతీ పాల్గొన్నారు.



ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్న అతిథులు

పైప్‌లైన్లను ఆధునీకరిస్తాం



నార్సింగిలో పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న జీఎం రవీందర్‌రెడ్డి

మణికొండ: పాత గ్రామాల్లో ఉన్న తాగునీటి పైప్ లైన్లు పాతవి కావటంతో లీకేజీలు, నీటి సరఫరా జరగకపోవటం సమస్యలు వస్తున్నాయని, అలాంటి వాటిని గుర్తించి ఆధునీకరిస్తామని జలమండలి జనరల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంలోని 17వ వార్డులో పైప్‌లైన్ల సమస్యతో నీటి సరఫరాకు ఇబ్బంది కలగటంతో బుధవారం కొత్త పైప్‌లైన్ పనులను ఆయన కౌన్సిలర్ ఉషారాణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాన పైప్‌లైన్లతో పాటు కొత్త కాలనీల్లో ప్రాజెక్టు పనుల్లో కొత్త పైప్ లైన్లు వేస్తున్నారన్నారు. పాత గ్రామాల్లోనే సమస్య వస్తుందని, వాటిని గుర్తించి ప్రాజెక్టు పనుల్లోనే చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ స్ఫూర్తి రెడ్డి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

భారీగా పశువుల అక్రమ రవాణా

పట్టుకున్న ఆర్‌జీఐఏ పోలీసులు

శంషాబాద్: భారీ ఎత్తున అక్రమంగా తరలిస్తున్న పశువుల కంటైనర్‌ను ఆర్‌జీఐఏ పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. గోరక్షణ సమితి సభ్యులు ఇచ్చిన సమాచారం మేరకు బుధవారం తెల్లవారు జామున కిషన్‌గూడ ఫ్లైఓవర్ వద్ద అనుమానాస్పదంగా కనిపించిన కంటైనర్‌ను తనిఖీ చేయడానికి పోలీసులు వెళ్లారు. కంటైనర్ ఆపకుండా వెళ్లడంతో దానిని పోలీసులు వెంబడించారు. బహదూర్‌పురా సమీపంలో కంటైనర్ స్వాధీనం చేసుకున్న పోలీసులు అందులో 51 ఆవులు, 23 ఎద్దులు ఒకదానిపై ఒకట పడి ఉన్నాయి. కిక్కిరిసి ఉండడంతో అందులోని ఎనిమిది ఆవులు కంటైనర్‌లో మృతి చెందినట్లు గుర్తించారు. బహదూర్‌పురాకు చెందిన ఇమ్రాన్ అనే వ్యక్తి ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరులో వాటిని కొనుగోలు చేసి బహదూర్‌పురా స్లాటర్ హౌస్‌కు తరలిస్తున్నాడు. పశువులను ధ్యాన్ ఫౌండేషన్‌కు తరలించిన పోలీసులు నిర్వాహకుడితోపాటు డ్రైవర్‌లు జావేద్, ఇబ్రహింఖాన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చిరుధాన్యాలపై అవగాహన కల్పించేందుకు 'మిల్లెట్స్–2023'



హైదర్‌గూడలో నిర్వహించిన మిల్లెట్స్ కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు

రాజేంద్రనగర్: చిరుధాన్యాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు మిల్లెట్స్–2023 కార్యక్రమాన్ని చేపడుతున్నామని నిర్వాహకుడు అంజన్‌కుమార్ వెల్లడించారు. తమ సొంత ఖర్చుతో 365 రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తానన్నారు. బుధవారం హైదర్‌గూడలో మిల్లెట్స్‌తో తయారు చేసిన టిఫిన్స్‌ను ఆయన అందజేశారు. అంజన్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ కాలనీ, బస్తీల వారీగా మిల్లెట్స్‌తో తయారైన టిఫిన్‌లను అందిస్తున్నారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 2023 సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

మైలార్‌దేవ్‌పల్లి: కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన పెంపొందిస్తున్నామని రంగారెడ్డి జిల్లా కంటి వెలుగు ఇన్‌చార్జి డాక్టర్ జయంత్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళ్లను జాగ్రత్తగా చూసుకోవాలని కంటికి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య శిబిరాలకు వచ్చిన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్లెస్సీ మౌనిక, సూపర్‌వైజర్ గౌరీ, ప్రవళిక, డీఈఓ మైవా, ఏఎన్ఎంలు భాగ్యలక్ష్మి, పద్మ, జెస్సీ, ఆశా వర్కర్లు మీనా, సువర్ణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

చిన్నగోల్కొండలో..

శంషాబాద్ రూరల్: కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని చిన్నగోల్కొండ సర్పంచు గుర్రం పద్మావతి అనంతరెడ్డి సూచించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. గ్రామంలో అందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లజోడు అందజేస్తారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు భిక్షపతి, వార్డు సభ్యులు మాధురి, గౌతంబాబు, లక్ష్మి, అరుంధతి, రాఘవేంద్ర, అమృత, సురేష్, మల్లేష్, అనుసూయ, పెద్దషాపూర్ పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ ప్రభాకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కంటివెలుగుతో ఎంతో మేలు..

మణికొండ: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో వేలాది మందికి మేలు జరుగుతుందని నార్సింగి మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్ అన్నారు. బుధవారం ఆయన ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న కార్యక్రమాన్ని పరిశీలించి సమస్య కఠినంగా ఉన్న వారికి మంజూరు అయిన కంటి అద్దాలను పంపిణీ చేశారు.



కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలిస్తున్న రంగారెడ్డి జిల్లా కంటి వెలుగు ఇన్‌చార్జి డాక్టర్ జయంత్



కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన కౌన్సిలర్ శ్రీకాంత్